

తెలుగు జర్నలిస్ట్ వాయిస్

వార్తా పత్రిక



ప్రచురణ : విజయనగరం | శుక్రవారం 02-10-2026 | చీఫ్ ఎడిటర్ : వేదుల సత్యనారాయణ | సంపుటి : 1 | సంచిక : 77 | పేజీలు : 4 | వెల : 2.00



పైలట్ స్మిత్ మచ్చర్‌కు గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేక పురస్కారం

- ప్రాణాలకు తెగించి 174 మంది ప్రయాణికులను కాపాడిన సాహసానికి గుర్తింపుగా 'విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు'
- కాక్‌పిట్‌లో దాడి జరిగినా విమానాన్ని సురక్షితంగా మళ్లించేందుకు ప్రయత్నించిన పైలట్
- ప్రస్తుతం సౌదీ అరేబియాలో చికిత్స.. సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు

దుబాయ్

దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ధైర్యసాహసాలు ప్రదర్శించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు కీలకంగా వ్యవహరించిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేక పురస్కారాన్ని ప్రకటించింది. ఆయన ధైర్యం, విధి నిర్వహణలో చూపిన తెగువను గుర్తింపుగా 'విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు'ను అందించనున్నట్లు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ప్రకటించారు. విమాన ప్రయాణంలో అనూహ్యంగా సోటు చేసుకున్న దాడి సమయంలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నారు. కాక్‌పిట్‌లో సహ పైలట్ అయినపై దాడి చేసి కత్తితో పొడిచినప్పటికీ, తీవ్రంగా గాయపడిన మచ్చర్ ఏమాత్రం భయపడకుండా విమానాన్ని ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రయత్నించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విమానాన్ని సురక్షిత ప్రాంతానికి మళ్లించేందుకు చర్యలు చేపట్టారు. దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ మచ్చర్ విమాన నియంత్రణపై దృష్టి సారించారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని ఓ విమానాశ్రయానికి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. విమానంలో మొత్తం 174 మంది మిగతా 2లో..

సుప్రీంకోర్టులో మమతకు

చుక్కెదురు

బ్యాంక్ ఖాతాల పిటిషన్ కొట్టివేత



జర్నలిస్ట్ వాయిస్ – న్యూఢిల్లీ

తృణమూల్ కాంగ్రెస్‌లోని మమతా బెనర్జీ వర్గానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఫ్రీజ్ చేసిన పార్టీ బ్యాంక్ ఖాతాలను తిరిగి నిర్వహించుకునేందుకు అనుమతించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో కోర్టుకు సహకరించడానికి ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు తాము సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలే నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. తృణమూల్ కాంగ్రెస్ రెండు వర్గాలుగా మిగతా 2లో..



మచ్చార్ ధైర్యసాహసాలు దేశానికి గర్వకారణం

174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ ప్రధాని ప్రశంస

జర్నలిస్ట్ వాయిస్ – న్యూఢిల్లీ

ఫ్లైదుబాయ్ విమానంలో దుండగుడి దాడికి గురై తీవ్రంగా గాయపడినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా పోరాడి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ స్మిత్ మచ్చార్ ధైర్యసాహసాలను ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ఆయన చూపిన తెగువ, సమయస్ఫూర్తి దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. గురువారం మచ్చార్ కుటుంబ సభ్యులతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఆయన భార్య, తల్లిదండ్రులను పలకరించి ధైర్యం చెప్పారు. దుండగుడి చేతిలో గాయపడినప్పటికీ మచ్చార్ తన ప్రాణాలను లెక్కచేయకుండా ప్రయాణికుల భద్రత కోసం పోరాడారని ప్రధాని పేర్కొన్నారు. శరీరం నుంచి రక్తం కారుతున్న పరిస్థితుల్లోనూ దుండగుడిని ఎదుర్కొంటూ కాక్‌పిట్ తలుపు తెరిచారని తెలిపారు. దీంతో విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది కాక్‌పిట్‌లోకి చేరి దుండగుడిని అదుపులోకి తీసుకునే అవకాశం ఏర్పడిందని వివరించారు. మచ్చార్ ఆ సమయంలో ప్రదర్శించిన ధైర్యం, తెగువ లేకపోయి ఉంటే పరిస్థితి మరింత భయానకంగా మారి ఉండేదని ప్రధాని అన్నారు. విమానయాన చరిత్రలో మరో విషాద ఘటన చోటుచేసుకునే ప్రమాదం ఉండేదని పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి విధి నిర్వహించిన మచ్చార్ సాహసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మచ్చార్ సమయస్ఫూర్తి, ధైర్యం కారణంగానే విమానంలోని 174 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడగలిగారని ప్రధాని తెలిపారు. అయన కారణంగా ఎంతో మంది కుటుంబాల్లో మిగతా 2లో..

ప్రభుత్వ విధానాలను మార్చి

పేదలకు సేవ చేయటమే నా బాధ్యత

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- బాపట్ల జిల్లా రేపల్లెలో 'పేదల సేవలో' కార్యక్రమం.. కూటమి ప్రభుత్వం వచ్చాక 28వ విడత పింఛన్ల పంపిణీ
- ప్రజల మధ్య ఉండటానికే వచ్చా.. ముఖ్యమంత్రి అంటే సామాన్యుడేనన్న చంద్రబాబు
- ఇప్పటివరకు పింఛన్ల ద్వారా రూ.76 వేల కోట్లు అందించామని వెల్లడి
- భూసమస్యలకు పరిష్కారం చూపుతున్నాం.. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని వ్యాఖ్య





జర్నలిస్ట్ వాయిస్ – బాపట్ల

బాపట్ల జిల్లా రేపల్లెలో గురువారం నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది 28వసారి మిగతా 2లో..




బోటానిక్స్ కంపెనీ..

ఉత్తరాంధ్ర రైతులకు వరం

- పసుపు, కాఫీ ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి
- యువకులు పరిశ్రమ రంగంలోకి రావడం సంతోషం
- పరిశ్రమల స్థాపనకు ఎంఎస్ఎమ్ఈ ప్రోత్సాహం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

జర్నలిస్ట్ వాయిస్ – విజయనగరం

పసుపు కాఫీ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేయటానికి దోహదపడే విధంగా బోటానిక్స్ కంపెనీ ప్రారంభించటం ఉత్తరాంధ్ర రైతులకు వరమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాంకేతిక సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని నెల్లిమర్ల నియోజకవర్గం సవరవిల్లి వద్ద యువ పారిశ్రామికవేత్తలు సురేష్, మధులు ఏర్పాటుచేసిన బోటానిక్స్ కంపెనీని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తరాంధ్రను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు లోకేష్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం అనేక పరిశ్రమలను తీసుకురావడం జరుగుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం ద్వారా దేశ విదేశాలకు ఉత్తరాంధ్ర వ్యవసాయ, ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. బోటానిక్స్ ద్వారా 400 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించడంతోపాటు 1100 కుటుంబాలకు మేలు జరగటం మరి ఎంతో సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి ఏ ఎం ఎస్ ఎం ఈ ద్వారా బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు మంజూరు చేయడానికి పాలసీని తీసుకురాబోతున్నట్లు తెలిపారు. ఎంపి కలిసేట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఇప్పటికే పరిశ్రమల స్థాపించడానికి కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే బోటానిక్స్ పరిశ్రమ మన ప్రాంతంలో ప్రారంభించడం అసందర్భంగా ఉందన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ స్థానికంగా రైతులు పండించే పసుపు అల్లం కొబ్బరి మామిడి వంటి పంటలను అమెరికా ఆసియా పసిఫిక్ దేశాలకు మిగతా 2లో..



నారా లోకేష్‌తో

చిన్న శ్రీను, సిరమ్మ భేటీ

- జిల్లా పార్టీ పరిస్థితులపై చర్చ
- స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచన

జర్నలిస్ట్ వాయిస్ – విజయనగరం

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్, తెలుగుదేశం పార్టీ నేత మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఆయన కుమార్తె, తెలుగుదేశం పార్టీ యువ నాయకురాలు, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరమ్మ గురువారం సాయంత్రం అమరావతిలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితులు, సంస్థాగత అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై నారా లోకేష్‌తో వారు చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి అభ్యర్థుల మిగతా 2లో..

రెండేళ్లలో అధిక మొత్తంలో నిధులు కేటాయించాం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

- రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి భారీగా నిధులు
- నెల్లూరులో మరో 1,250 మందికి త్వరలో శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలు
- నా కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లోకి రారు.. కుమార్తె షరణి మేయర్‌గా పోటీ చేయరు
- ఆరోపణలను పట్టించుకోను.. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా



జర్నలిస్ట్ వాయిస్ – నెల్లూరు

ఆంధ్రప్రదేశ్‌లోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి గత రెండేళ్లలో అధిక మొత్తంలో నిధులు కేటాయించామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని చెప్పారు. నెల్లూరులో గురువారం ఆయన మాట్లాడారు. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో వేలాది మంది లబ్ధిదారులకు శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలను అందించామని మంత్రి తెలిపారు. పట్టాల పంపిణీ ద్వారా ఎన్నో ఎళ్లుగా ఇళ్ల స్థలాలు, నివాసాలకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలకు పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. నెల్లూరు నగరంలో గతంలో 1,450 మందికి శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలను అందించామని నారాయణ తెలిపారు. త్వరలో మరో 1,250 మందికి పట్టాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందించి వారికి శాశ్వత నివాస భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లామని మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటి ఫలితాలను వారికి అందేలా చూస్తామని చెప్పారు. అభివృద్ధి పనుల ఆధారంగా ప్రజల మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తన కుటుంబ సభ్యుల మిగతా 2లో..

నిరుద్యోగులకు మంత్రి లోకేశ్ గుడ్ న్యూస్

నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల..!

జర్నలిస్ట్ వాయిస్ – అమరావతి

డీఎస్సీ ఆశావహులకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. విద్యాశాఖ అధికారులతో లోకేశ్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులకు తీపి కబురు చెప్పారు. మరోవైపు, రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 స్కూళ్లను గుర్తించి 'టీప్ స్కూల్స్'గా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' అమలు చేయాలన్నారు. ముఖ్యంగా డ్రాపౌట్స్‌పై దృష్టి సారించాలని సూచించారు. ఇందుకు సింగపూర్ మంత్రి షణ్ముగం మిగతా 2లో..

